ప్రభాత **ఉదయం**
తెలుగు దినపత్రిక



## వారిద్దరూ ఫారిన్ ట్రిప్పుకు రెడీ

### రాహుల్, అఖిలేశ్‌పై సెటైర్లు
### యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

2లో..

సంపుటి: 2 | సంచిక: 38 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 18 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# నా కుమారున్ని మీకు అప్పగిస్తున్నాను: సోనియాగాంధీ



లఖ్‌నవూ, మే 17 (ప్రభాత ఉదయం): తన కుమారుడు రాహుల్ గాంధీని రాయ్‌బరేలీ ప్రజలకు అప్పగిస్తున్నానని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో రాహుల్‌కు మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలనుద్దేశించి ప్రసంగించిన సోనియా తన కుమారున్ని ప్రజలకు అప్పగిస్తున్నానని, రాహుల్ వారిని ఎప్పటికీ నిరాశపరచరని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా రాయ్‌బరేలీ నియోజకవర్గానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న సోనియాగాంధీ ఈ ఏడాది ప్రారంభంలో రాజ్యసభకు వెళ్లారు. ఆమె స్థానం నుంచి ఈసారి ఎన్నికల బరిలో రాహుల్ నిల్చున్నారు. సోనియా మాట్లాడుతూ "ఇందిరాగాంధీ, రాయ్‌బరేలీ ప్రజలు నాకు నేర్పిన పాఠాలే ..మిగతా 2లో

### 48 గంటల్లో పోలింగ్ శాతాలపై..
# ఈసీ స్పందన కోరిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ, మే 17 (ప్రభాత ఉదయం): పోలింగ్ ముగిసిన 48 గంటల్లోనే పోలింగ్ కేంద్రాలవారీగా ఓటింగ్ శాతాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ప్రచురించేలా చూడాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారించింది. దీనిపై వారం రోజుల్లోగా స్పందనను తెలియజేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. మే 24న దీనిపై విచారణ జరుపుతామని తెలిపింది. ప్రతీ పోలింగ్ కేంద్రంలో పోల్ అయిన ఓట్ల సంఖ్యను విడివిడిగా ఫారం-17 సి పార్ట్ 1 స్కాన్డ్ ప్రతుల రూపంలో పొందుపరిచేలా చేయాలని, ఈమేరకు ఈసీకి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఏడీఆర్ సుప్రీంలో పిటిషన్ దాఖలు ..మిగతా 2లో

# నేడు కేబినేట్ సమావేశం

### కీలక నిర్ణయాలు తీసుకోనున్న మంత్రి మండలి



హైదరాబాద్, మే 17 (ప్రభాత ఉదయం): రాష్ట్ర సచివాలయంలో మే 18వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది , రైతు రుణమాఫీతోపాటు, రాష్ట్ర ఆదాయం పెంపు, వర్షాకాల సీజన్ లో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతుంది. మే 18వ తేదీ శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. లోక్‌సభ ఎన్నికల కారణంగా కేబినెట్ సమావేశం నిర్వహించక చాలా రోజులు అయ్యింది. దీంతో ఈ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో, పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలు, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్ లో చర్చించనున్నారు. 9,10 షెడ్యూల్ లోని ఆస్తులపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రుణమాఫీ కోసం దాదాపు రూ. 40 వేల కోట్లు అవసరం కాగా, అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇందుకు సంబంధించి రైతు కార్పోరేషన్ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది..దీంతో ఈ సమావేశంలోనే రైతు కార్పోరేషన్ పై నిర్ణయం తీసుకోనుంది. అలాగే ధాన్యం కొనుగోళ్ల పురోగతిని కేబినెట్ సమీక్షించనుంది. జూన్ నెల అరంభం నుంచి ఖరీఫ్ పంట సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, నీటి ప్రణాళికపై చర్చ జరగనుంది. పెరిగిన ఖర్చుకు తగ్గట్టుగా రాష్ట్ర ఆదాయం పెంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఆదాయ మార్గాలను వెతికే పనిలో పడింది రాష్ట్ర సర్కార్. రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుతో పాటు వనరుల సమీకరణకు తీసుకోవలసిన చర్యలపై కేబినెట్‌లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. దీంతో నివేదికలోని ..మిగతా 2లో



# నేషనల్ హైవేపై ప్రమాదాలకు చెక్

### 17 బ్లాక్ స్పాట్స్ ఇవే..

హైదరాబాద్, మే 17 (ప్రభాత ఉదయం): హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ అలర్ట్ అయ్యింది. హైవేపై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రెండు శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఎన్సీ గణపతిరెడ్డి, నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ రజాక్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హైదరాబాద్- విజయవాడ హైవేపై 17 బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలను గుర్తించినట్లు మంత్రి కోమటిరెడ్డికి తెలిపారు అధికారులు. చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల, కట్టంగూర్, ఇనుపాముల, టేకుమట్ల, సూర్యాపేట టౌన్‌లోని ఎస్వీ కాలేజ్, జనగాం క్రాస్ రోడ్, ఈనాడు జంక్షన్, దురాజ్ పల్లి జంక్షన్, మునగాల మండలం ముకుందాపురం, ఆకుపాముల, కోమరబండ, కటకొమ్ముగూడెం, మేళ్లచెరువు, శ్రీరంగాపురం, రామాపురం ..మిగతా 2లో

### కవితపై రాజకీయ దురుద్దేశ్యంతో
# కేసులు

### ఆమె ధైర్యంగా ఉన్నారన్న ప్రవీణ్ కుమార్
### ఉదయం తీహార్ జైలులో కవితతో భేటీ



న్యూఢిల్లీ,మే17(ఆర్ఎన్ఎ):లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పది గంటలకు తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్...' కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు చేసిరంటేనే ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా ..మిగతా 2లో

### త్వరలో గ్రూప్-4
# సర్టిఫికెట్ల వెరిఫికేషన్

హైదరాబాద్, మే 17 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి త్వరలోనే అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తామని శుక్రవారం టీఎస్‌పీఎస్సీ అధికారులు తెలిపారు. 1:3 నిష్పత్తి ప్రకారం జనరల్ అభ్యర్థులను, 1:5 నిష్పత్తి ప్రకారం పీడబ్ల్యూడీ అభ్యర్థులను ఎంపిక చేసిన జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. కమ్యూనిటీ, నాన్ క్రిమిలేయర్, పీడబ్ల్యూడీ సర్టిఫికెట్లు, స్టడీ, రెసిడెన్సీ సర్టిఫికెట్ (క్లాస్ 1 నుంచి 7)వరకు, రిజర్వేషన్లు, రిలాక్సేషన్, అర్హతలకు సంబంధించిన ఈక్వెలెంట్ సర్టిఫికెట్లు వంటి వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్సీ అధికారులు అభ్యర్థులకు సూచించారు.






# ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు

### దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీలదే ప్రాబల్యం
### బిఆర్ఎస్‌కు అనుకూలంగా విజయశాంతి వ్యాఖ్యలు

2

# తెలుగు రాష్ట్రాలకు కుండపోతే..

### వచ్చే 5 రోజులు భారీ వర్షాలు.. లేటెస్ట్ వెదర్ రిపోర్ట్!



హైదరాబాద్, మే 17 (ప్రభాత ఉదయం): తెలుగు రాష్ట్రాలను అలర్ట్ చేసింది వాతావరణశాఖ. రానున్న ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయంటూ హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఎల్లో హెచ్చరిక జారీచేసింది. ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏపీలో ఐదు రోజులపాటు కుండపోత వానలు కురుస్తాయని వాతావరణ శాఖ ..మిగతా 2లో

# తెలుగు రాష్ట్రాలకు కుండపోతే..

మొదటి పేజీ తరువాయి...

హెచ్చరించింది. కోస్తాంధ్రను ఆనుకుని ఉపరితల ద్రోణి ఏర్పడటం కారణంగా కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది వాతావరణశాఖ. దీంతో ఇవాళ ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణశాఖ. ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని చెప్పింది. అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం. నైరుతి రుతుపవనాలు ఈనెల 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి బలహీన పడటం కారణంగా.. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. గంటకు 40 నుంచి50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది తెలిపింది వాతావరణశాఖ. తెలంగాణలోను వచ్చే 5 రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇవాళ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాలల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని



పేర్కొంది. ఐదు రోజుల పాటు ఆయా జిల్లాలకు యెల్లో హెచ్చరిక జారీ చేసింది వాతావరణశాఖ. 18 నుంచి 20 వరకు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వివరించింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై జీహెచ్ఎంసీ అలర్ట్ అయింది. అధికారులతో మేయర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాలాల దగ్గర ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈదురుగాలులతో చెట్లు విరిగే ప్రమాదం ఉన్నందున.. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. మరోవైపు నైరుతి పవనాల విషయంలో వాతావరణ శాఖ తీపి కబురు చెప్పింది. ఈ ఏడాది నైరుతి పవనాలు ఈ నెలాఖరుకు కాస్త అటూ ఇటూ ప్రవేశించవచ్చని ప్రకటించింది. ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కావచ్చని స్పష్టం చేసింది. గత ఏడాది నైరుతి తీవ్రంగా నిరాశపర్చింది. వాతావరణ శాఖ తాజా ప్రకటన దేశంలో రైతులతో పాటు అనేక వర్గాల్లో సంతోషాన్ని నింపింది.



## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకై అలుపెరగకుండా శ్రమించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

### ఎమ్మెల్యే అరికపూడి గాంధీ...

కూకట్‌పల్లి,మే 17 (ప్రభాత ఉదయం) పార్లమెంట్ ఎన్నికల ముగిసిన తదనంతరం ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళనాయకులు, కార్యకర్తలు, ,అభిమానులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంతో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ అభిమానులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన స్వల్ప కాలంలోనే పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పటికీ తనకు అఖండ మెజార్టీ అందించటమే కాకుండా.. బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు తామే అభ్యర్థిలా భావించి అలుపెరగకుండా శ్రమించారని ఎమ్మెల్యే గాంధీ వారిని అభినందించారు. రాజకీయ పరంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నా నిజమైన నిఖార్సయిన గులాబీ శ్రేణులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజా క్షేత్రంలో నిలబడి అవిరళ, నిర్విరామంగా కృషి చేసారన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లటంలో, ఓటర్లను చైతన్య పరచటంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల కృషి స్ఫూర్తి దాయకమని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలే ఎప్పటికయినా పార్టీకి బలమని, బలగమని గులాబీ సైనికులు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా నియోజకవర్గ, డివిజన్, కాలనీ , బూత్ స్థాయి నేతలు, మహిళా కార్యకర్తలకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు ఎన్నికలలోనూ ఇదే స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు మంజుల, స్వప్న, బిజాన్ బీ, ఎస్ కే బీబీ, గణిత, సరస్వతి, రమాదేవి, చంద్రకళ, లక్ష్మమ్మ, లక్ష్మి, రాణి, నీలా, లావణ్య, నిర్మల, లత, భారతమ్మ, లక్ష్మీదేవి, లలితమ్మ, చంద్రకళ, దుర్గాభవని, స్వరూప మరియు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో విషాదం

### సీరియల్ నటుడు చంద్రకాంత్ ఆత్మహత్య



హైదరాబాద్, మే17(ప్రభాత ఉదయం) : సీరియల్ నటుడు చంద్రకాంత్ మణికొండ లో తాను నివాసం ఉంటున్న ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. అల్కాపూర్ కాలనీ లో ఈ సంఘటన జరిగింది. విషాదం లో మునిగిపోయి కుటుంబ సభ్యులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నార్సింగ్ పోలీసులు.

## నేడు కేబినేట్ సమావేశం

మొదటి పేజీ తరువాయి...



సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని కేబినెట్ నిర్ణయించే అవకాశముంది. జూన్ నెల నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభంకానుండడంతో స్కూల్స్, కాలేజీల ప్రారంభానికి ముందే తీసుకోవల్సిన జాగ్రత్తలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇవే కాకుండా చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న మరికొన్ని అంశాలను కేబినెట్‌లో చర్చించనున్నారని సమాచారం.

## వారిద్దరూ ఫారిన్ ట్రిప్పుకు రెడీ

### రాహుల్, అఖిలేశ్‌పై సెటైర్లు

### యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

లక్నో,మే17(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో శుక్రవారం పాల్గొన్న ఆయన రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల తర్వాత నేతల ఫారిన్ టూర్ల టికెట్లు బుక్ అయ్యాయని తనకు ఎవరో సమాచారం అందించాలని అన్నారు. ఇద్దరి పేర్లను నేరుగా తీసుకోకుండా.. ' కాంగ్రెస్, ఎస్పీ పార్టీల కలలు చెదిరిపోయాయి. జూన్ 4 తర్వాత ఓటమికి ఎవరిని నిందించాలనే ఎ÷-లాన్ వేస్తున్నారు. వారి విదేశీ పర్యటన టిక్కెట్లు కూడా బుక్ అయ్యాయని ఎవరో నాకు సమాచారం ఇచ్చారు' అని ప్రధాని అన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి లేదు, కాంగ్రెస్ మొత్తం కుటుంబ గౌరవాన్ని కాపాడటంలో నిమగ్నమైందని ఆయన ఆరోపించారు. ప్రతీ ఎన్నికల్లో భావసారూప్యత ఉన్న కాంగ్రెస్, ఎస్పీలు భాగస్వామ్యంలో పోటీ చేయతాయని, ఈ రెండు కూడా కుటుంబం, అవినీతి కోసం రాజకీయాల్లో ఉన్నాయని, రెండు పార్టీలు ఓటు బ్యాంకును సంతోషపెట్టడానిక ఏదైనా చేయగలరని, ఇరు పార్టీలు నేరస్తులు, మాఫియాను ప్రోత్సహిస్తాయని, కాంగ్రెస్-ఎస్పీలు రెండూ కూడా ఉగ్రవాదుల పట్ల సానుభూతితో ఉంటాయని ఆయన అన్నారు. గ్యాంగ్‌స్టర్, ఇటీవల మరణించిన ముఖ్తార్ అన్సారీ ఇంటికి వెళ్లి అఖిలేష్ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించడంపై ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాఫియాపై సమాజ్‌వాదీ పార్టీ ప్రేమ ముగియలేదు, వారి పార్టీ అధినేత మాఫియా సమాధిపై 'ఫాతియా' చదువుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పాకిస్తాన్ భారత్‌పై దాడి చేసేదని, కాంగ్రెస్ వారికి క్లీన్‌చిట్ ఇచ్చుయేది, వారు 'కాషాయ ఉగ్రవాదం' అంటూ తప్పుడు కథనాలు అల్లేవారని ఆరోపించారు. యూపీలో గతంలో ఎస్పీ సర్కార్ అల్లర్లకు ఆతిథ్యం ఇస్తుంటే, గ్యాంగ్‌స్టర్ సీఎంని కలిసేందుకు హెలికాప్టర్లతో పర్యటించేవారని ప్రధాని అన్నారు.

## ప్రాంతీయ భావోద్వేగాలను తక్కువ చేయరాదు

### దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీలదే ప్రాబల్యం

### బిఆర్ఎస్‌కు అనుకూలంగా విజయశాంతి వ్యాఖ్యలు

హైదరాబాద్,మే17(ఆర్ఎన్ఎ):రాజకీయాల్లో కొంత కాలంగా సైలెంట్ గా ఉన్న విజయశాంతి హఠాత్తుగా బీఆర్ఎస్‌కు మద్దతుగా తెరపైకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విజయశాంతి ఖండించారు. ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండడం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానమననారు. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు, బీజేపీ కనీసం ఆలోచన చెయ్యని అంశం బహుశా కిషన్ రెడ్డి గారి ప్రకటన భావం అని చెప్పుకొచ్చారు. నిజానికి ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని బీజేపీ నేతలే కాదు కాంగ్రెస్ నేతలు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే విజయశాంతి కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుందని.. బీజేపీ నేతలే అర్థం చేసుకోలేదన్నట్లుగా సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుతం విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఎన్నికలకు ముందు ఆమె బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆమెను పట్టించుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆమె పేరు పరిగణనలోకి తీసకోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పట్టించుకోలేదు. కనీసం ప్రచారానికి కూడా పిలువలేదు. కాంగ్రెస్ తీరుపై ఆమె అసంతృప్తిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. విజయశాంతి సొంత పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తర్వాత తన పార్టీని టీఆర్ఎస్ లో విలీనం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలిచారు. పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పార్లమెంట్ లో పోరాడారు. తెలంగాణ ఇస్తే.. టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత అలా చేయలేదని విజయశాంతి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనకపోయినప్పటికీ.. కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీలో చేరినా ఎన్నికల వరకూ ఉండలేదు. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ కాంగ్రెస్సేనని అనుకుని మళ్లీ ఆ పార్టీలో చేరారు. ఇన్ని పార్టీలు మారడం వల్ల ఆమెకు రాజకీయాల్లో ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. తాజాగా బీఆర్ఎస్ కు మద్దతుగా మాట్లాడుతూండటం ఆసక్తికరంగా మారింది.

## నేషనల్ హైవేపై ప్రమాదాలకు చెక్

మొదటి పేజీ తరువాయి...

ఎక్స్ రోడ్, నవాబ్‌పేట జంక్షన్ ప్రాంతాల్లో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు రహదారుల శాఖ వెల్లడించింది. అయితే.. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలతో ప్రమాదాల నివారణకు ఆదేశాలు జారీ చేశారు మంత్రి కోమటిరెడ్డి. ఈ క్రమంలోనే.. సైన్ బోర్డ్స్, హెవీ స్పీడ్ నిర్మూలన, కొన్ని చోట్ల 6 లేన్లుగా రోడ్డు నిర్మాణం చేయడం, జంక్షన్ డెవలప్‌మెంట్స్, వెహిలకిల్ అండర్ పాస్‌ల నిర్మాణం, రెండు వైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణం వంటి చర్యలతో బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు ప్లాన్ చేస్తున్నారు అధికారులు. వాస్తవానికి.. హైదరాబాద్- విజయవాడ హైవేపై చాలాకాలంగా బ్లాక్ స్పాట్స్ మరమ్మతుల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం 17 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించగా.. ఆయా ప్రాంతాల్లో పనులకు 326 కోట్ల వ్యయం అవుతుందని అధికారుల అంచనా వేశారు. మొత్తంగా.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న హైదరాబాద్- విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది.

## కవితపై రాజకీయ దురుద్దేశ్యంతో కేసులు

మొదటి పేజీ తరువాయి...

పీఎంఎల్ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని... అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరినవారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టీవ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ... 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచివేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ... దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బిఆరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి....సీబీఐ, ఈడీని ఆప్, బిఆరెస్ మీదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో పాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడలకు ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పనున్నారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఎన్ని కేసులు పెట్టిన తలవంచకుండా పోరాటం చేస్తాం. మొండిగానే పోరాడుతామని కవిత చెప్పారు.

## నా కుమారున్ని మీకు అప్పగిస్తున్నాను: సోనియాగాంధీ

మొదటి పేజీ తరువాయి...

రాహుల్, ప్రియాంకలకు నేర్పించాను. బలహీనుల వైపు నిలబడమని, ప్రజల హక్కుల కోసం పోరాడమని వారికి చెబుతూ పెంచాను. 2004లో నేను తొలిసారి ఈస్థానం నుంచి పోటీ చేసినప్పటినుంచి ఇప్పటివరకు మీరు నాకు చాలా ప్రేమను ఇచ్చారు. చాలాకాలం తర్వాత మీ మధ్యకు వచ్చాను. 20 ఏళ్లు ఇక్కడినుంచి ఎంపీగా పనిచేసే అవకాశం కల్పించారు. ఇది నా జీవితంలో అతిపెద్ద ఆస్తి. మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. రాయ్‌బరేలీ నా కుటుంబం, అమేఠీ కూడా నా ఇల్లే. ఈ ప్రదేశంతో నాకు జ్ఞాపకాలు మాత్రమే కాదు, మా కుటుంబం మూలాలు సైతం గత 100 ఏళ్లుగా ఈ నేలతో ముడిపడి ఉన్నాయి. మన బంధం గంగ అంత పవిత్రమైనది."అని అన్నారు. రాయ్‌బరేలీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున ఎన్నికల బరిలో ఉన్న రాహుల్‌కు ప్రత్యర్థిగా భాజపా అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ పోటీ చేస్తున్నారు. అమేఠీలో భాజపా తరపున కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ తరపున కిషోరీ లాల్ శర్మ తలపడనున్నారు. మే 20న లోక్‌సభ ఎన్నికల ఐదవ దశలో రాయ్‌బరేలీ, అమేఠీలలో పోలింగ్ జరగనుంది. అమేఠీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ "నేను 42 సంవత్సరాల క్రితం మా నాన్న (రాజీవ్ గాంధీ)తో కలిసి ఇక్కడికి మొదటిసారి వచ్చాను. రాజకీయాల గురించి ఏమైనా నేర్చుకున్నానంటే అది నాకు అమేఠీ ప్రజలే నేర్పారు. కాంగ్రెస్ తరపున కిషోరీ లాల్ శర్మ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కాబట్టి అతడికి ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతున్నాను. నేను అమేఠీ నుంచి కాకుండా రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నానని మీరు అనుకోకండి.. నేను ఇక్కడివాడిని ఎప్పటికీ ఇక్కడే ఉంటాను" అని ఆయన తెలిపారు.

## 48 గంటల్లో పోలింగ్ శాతాలపై.. ఈసీ స్పందన కోరిన సుప్రీంకోర్టు


మొదటి పేజీ తరువాయి...




చేసింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న ముగిసినా, పోలైన ఓట్ల సంఖ్యను 11 రోజుల తరవాత ఏప్రిల్ 30న ప్రచురించారు. ఏప్రిల్ 26న జరిగిన రెండో దశ పోలింగ్ శాతాన్ని నాలుగు రోజుల తరవాత అందుబాటులో ఉంచారు. పోలింగ్ రోజున ఎన్నికల సంఘం వెల్లడించిన ఓటింగ్ శాతం కన్నా అయిదారు శాతం ఎక్కువగా ఏప్రిల్ 30న గణాంకాలు కనిపించాయి. దీనిపై అనుమానాలు తలెత్తుతున్నాయని ఏడీఆర్ తమ పిటిషన్‌లో పేర్కొంది.







ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

# రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపాలి





### జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారిని నీరజ గాంధీ
### వెలిజర్ల రైతు వేదికలలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన

షాద్నగర్,మే 17(ప్రభాత ఉదయం):రైతులు పామ్ ఆయిల్ పంట సాగుపై ముగ్గు చూపాలనీ రంగారెడ్డి జిల్లా జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ శాఖ అధికారిని నీరజ గాంధీ రైతులకు సూచించారు.ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన,శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ శాఖ అధికారిని నీరజ గాంధీ మాట్లాడుతూ...వ్యవసాయంలో రైతులు నూతన పద్ధతులు పాటించాలని ప్రధానంగా రంగారెడ్డి జిల్లాలో రైతులు పామాయిల్ వైపు మొగ్గు చూపాలని సూచించడం జరిగింది.పామ్ ఆయిల్ పంటకు మొక్కల పైన,డ్రిప్ ఇరిగేషన్ కు,పంట నిర్వహణ కొరకు గవర్నమెంట్ రాయితీలు ఇవ్వడం జరుగుతుంది.గవర్నమెంట్ ఇచ్చేటువంటి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.రాష్ట్ర ఫామ్ ఆయిల్ సలహాదారులు డాక్టర్ బి.ఎన్ రావు మాట్లాడుతూ...పామాయిల్ ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటుంది అదేవిధంగా చీడపీడల బెడద అనేది కూడా తక్కువగా ఉంటుంది ఒక ఎకరానికి 8 నుంచి 12 టన్నుల దిగుబడి అనేది రావడం జరుగుతుంది.దీని ద్వారా రైతుకు ఒక ఎకరానికి నికరంగా లక్ష రూపాయల వరకు మిగులుతుంది అని వివరించారు.అదేవిధంగా పామాయిల్లో మూడు సంవత్సరాల పాటు అంతర పంటలు అన్ని రకాలైనటువంటి కూరగాయలు మొక్కజొన్న పత్తి కంది.అరటి,బొప్పాయి పంటలు సాగు చేసుకోవచ్చని వివరించడం జరిగింది.పామాయిల్ ప్రధానంగా మూడున్నర ఏళ్లకు పంట స్టార్ట్ అయి 30 ఏళ్ల పాటు నిరవధికంగా దిగుబడి అనేది రావడం జరుగుతుంది.నీటి వసతి ఉన్న రైతులు ఈ పంటను వేసుకోవాలని సూచించడం జరిగింది.వాల్యూ ఆయిల్ గ్యాస్ సర్వీసెస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహనరావు మాట్లాడుతూ...కంపెనీ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటుంది,మండలానికి ఒక ఫీల్డ్ ఆఫీసర్ నియమించడం జరిగిందన్నారు.వారి ద్వారా నిరంతరం పంట పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.రైతులకు క్షేత్ర సందర్శన లా ద్వారా అవగాహన కల్పిస్తామని వివరించారు.షాద్ నగర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ రాజరత్నం మాట్లాడుతూ...వ్యవసాయంలో రైతులు పామాయిల్ సాగు చేస్తూ అందులో అంతర పంటలుగా పత్తి మొక్కజొన్న కూరగాయలు చిరుధాన్యాలు పండించి అధిక లాభాలు పొందాలని వివరించడం జరిగిందన్నారు.ఈ సమావేశనికి హాజరైన అధికారులు షాద్ నగర్ డివిజన్ ఉద్యానవన అధికారిని ఉషారాణి,వెల్జర్ల క్లస్టర్ ఏఈఓ రమణ రావు,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ మల్లారెడ్డి రైతులు పాల్గొన్నారు.



## యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలి.. సమాజా నిర్మాణానికి మొదటి మేట్టుగా నిలవాలి

### శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్....

కూకట్పల్లి,మే 17 (ప్రభాత ఉదయం) నవ సమాజ నిర్మాణానికి కీలక పాత్ర యువతే అని,సమాజంలో ప్రత్యేక గుర్తింపు యువతకు మాత్రమే ఉంటుందని, శ్రీ కృష్ణ యూత్ 1998సం నుంచి సమాజ నిర్మాణానికి మరియు ప్రజలకు మేలు చేసే విధంగా శ్రీ కృష్ణ యూత్ కార్యాలయం ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వ్యవస్థాపకులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నల్లగండ్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ కార్యాలయంలో శ్రీ కృష్ణ గౌడ్ 52వ జయంతిని పురస్కరించుకుని గ్రామ సభ్యులు, యూత్ సభ్యులు, నియోజకవర్గ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు ముదిరాజ్, శ్రీ కృష్ణ యూత్ ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్, మాజీ అధ్యక్షులు ప్రదీప్, భాస్కర్, జయ సాయి, సభ్యులు మధు యాదవ్, శివనంద్ రెడ్డి, సాయిరాజ్,సతీష్, నియోజకవర్గ నాయకులు రామారావు, చంద్రా రెడ్డి, రాజీ రెడ్డి, గోపాల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్‌లేని ప్రాంతాలు

రాజేంద్రనగర్, మే17(ప్రభాత ఉదయం) నేషనల్ పోలీస్ అకాడమీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన రాఘవేంద్ర కాలనీ, అలీబై మజీద్ ప్రాంతం, శాస్త్రి పురం ప్రాంతాలలో శనివారం ఉదయం 8:30 నుండి 9 గంటల వరకు సరఫరా నిలిపిస్తున్నట్లు ఆయన పేరు కొన్నారు.

### మైలార్ దేవ్ పల్లి సెక్షన్ పరిధిలో...

బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 7:30 నుండి 8 గంటల వరకు వినాయక నగర్, అయేషా కాలనీ, అలీ నగర్ అహ్మద్నగర్ కింగ్స్ అవెన్యూ , రహమత్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుండి 8:30 గంటల వరకు తులసి నగర్ వాదే ఈ ఫర్హాన్, సుభాన్ హిల్స్ క్రిస్టల్ టౌన్ రహమత్ కాలనీ హాశామాబాద్, దుర్గా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 8:30 నుండి 9 గంటల వరకు వినాయక నగర్, దుర్గా నగర్ ,పైనీర్ పాఠశాల ప్రాంతం, గణేష్ నగర్, శాంతినగర్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని పి అండ్ టీ కాలనీ, మిలిటరీ 2, హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ విద్యుత్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలైన మ్యాపుల్ టౌన్, పి అండ్ టీ కాలనీ, ఏ బి సి డి బ్లాక్, పద్మ శ్రీ హిల్స్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించగలరని ఆయన కోరారు.

### మణికొండ పరిధిలో నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు

గండిపేట మండలంలోని గండిపేట , బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 6 నుండి 6:30 వరకు, గండిపేట, బృందావన్ కాలనీ, జిల్లా గ్రీన్ ప్రాంతాలలో... ఔటర్ రింగ్ రోడ్డు విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 6:30 గంటల నుండి 7 గంటల వరకు మంగల్ గడ్డ, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్... వట్టి నాగులపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం ఏడున్నర నుండి 8 గంటల వరకు వట్టినాగులపల్లి గ్రామం, వివేకానంద నగర్ విద్యుత్, వీరభద్ర ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 8:30 నుండి 9 గంటల వరకు వివేకానంద నగర్ నర్సింగ్ హైట్స్, క్యూబా మజీద్ కాలనీ, సజ్జన్ సింగ్ లేఅవుట్, శ్రీనగర్, గ్రే హౌండ్స్, ఈ ఐ పి ఎల్ విల్లాస్ బాబు ఖాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుండి 8 గంటల వరకు ఓజీఎం, బాబు ఖాన్ విల్లాస్, దంతు స్ట్రీట్, ప్రైవేటు విల్లా, నియో పోలీస్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ రెడ్డి తెలిపారు...

ఇబ్రహీం భాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో... ఇబ్రహీం భాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మణికొండ పుప్పాలగూడ సెక్రటేరియట్ కాలనీ పంచవటి కాలనీ, శివాజీ నగర్, అల్కాపురి లాంగ్వేజ్ ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించగలరని ఆయన కోరారు



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏడిఈ సత్యనారాయణ

## రాత్రింబవళ్లు పనిచేస్తూ వినియోగదారులకు విద్యుత్ సేవలు: ఏడిఈ సత్యనారాయణ

బండ్లగూడ, మే17(ప్రభాత ఉదయం) విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా అందజేస్తున్నామని రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ తెలిపారు. టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ సి ఎం డి ముషారఫ్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి విధి నిర్వహణలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి అంతరాయం లేకుండా సరఫరా అందించేందుకు ఆయన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ సత్యనారాయణ మాట్లాడుతూ... విద్యుత్ అధికారులు, సిబ్బంది ఎండనక, వాననక విద్యుత్ వినియోగదారులకు సేవలు అందిస్తున్నారన్నారు. యాజమాన్యం సూచనల మేరకు పనిచేస్తూ వినియోగదారుల సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ సాగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జేఎల్ఎం సత్యం, ఆర్టిజన్ లు పాల్గొన్నారు.

## గగన్ పహాడ్ ఏ1 ప్లాస్టిక్ కంపెనీ గదిలో ఓ కార్మికుడు ఆత్మహత్య

రాజేంద్రనగర్, మే27(ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ మండలం కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక ప్రాంతంలోని గగన్ పహాడ్ లో అనుమానాస్పదనంగా ఓ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏ వన్ ప్లాస్టిక్ పరిశ్రమలో పనిచేసే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కరుణ బాసర(30) ఈ మధ్యకాలంలోనే వివాహం చేసుకొన్నాడు. కుటుంబాన్ని పోషించడం కోసం గత ఆరు నెలల కిందట నుంచి పరిశ్రమంలో పనిచేస్తున్నాడు. పరిశ్రమకు సంబంధించిన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది . ఈ ఘటన తెలుసుకున్న సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్, సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ సంఘటన స్థలానికి వెళ్లి కార్మికుడు చనిపోయిన స్థలాన్ని సందర్శించడం జరిగింది. చనిపోయిన కార్మికుడు కు సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరు ఇక్కడ లేరు. పరిశ్రమ యజమానిని వివరణ కోరగా, కార్మికుడు విధులు నిర్వహించి తన గదిలో రెస్ట్ తీసుకుంటానని గురువారం వెళ్ళాడు అంతకు మించి నాకేం తెలియదు అని చెప్పడం జరిగింది . కార్మికుడు చనిపోయిన పరిస్థితి చూస్తే అతడు రెండు కాళ్లు భూమికి ఆనుకొని ఉన్నాయి . ఒకవేళ ఉరిపెట్టుకున్నట్లయితే కాళ్లు భూమికి అనకుండా ఉంటాయి. ఇదే విషయాన్ని యజమానిని ప్రశ్నించడం జరిగిందని సీఐటీయూ నాయకులు తెలిపారు. పోలీసులు కేసును దర్యాప్తు చేయాలని కోరడం జరిగిందన్నారు. మృతుని కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత కార్మికుడికి న్యాయం చేస్తానని పరిశ్రమ యజమాని చెప్పడం జరిగింది కార్మికుని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించిన శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న కార్మికుడు



ఎంఐఎం నాయకుడు యాసర్ అరాఫత్ పై సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్న న్యాయవాది కొంగళ్ళ నవీన్

## ఎంఐఎం నాయకుడు యాసర్ అరాఫత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### న్యాయవాది కొంగళ్ళ నవీన్

రాజేంద్రనగర్, మే 17(ప్రభాత ఉదయం): ఏఐఎంఐఎం నాయకుడు, యాకుత్ పురా నియోజకవర్గం ఇంచార్జి యాసర్ అరాఫత్ , అతని అనుచరులపై సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు, న్యాయ వాది కొంగళ్ల నవీన్ ఫిర్యాదు చేశారు . శుక్రవారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చారిని కలిసి 13 న జరిగిన పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా హైదరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి మాధవి లతా ని ఎంపీ అభ్యర్థి అని కూడ చూడకుండా ఇష్ట రాజ్యాంగ దుర్భాషలాదాడని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. మహిళ అయిన మాధవీలత పై పై కి వచ్చి ఇష్టమొచ్చినట్లు యాసర్ అరాఫత్ , అతని అనుచరులు 100 మందికి పైగా వచ్చి తిట్టారన్నారు. ఆ రోజు సాయంత్రం 3 గంటల సమయంలో యాకుత్ పుర లో జరిగింది, అక్కడ పోలింగ్ కొనసాగుతున్న సమయం లో 144 సెక్షన్ ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా గుంపులు గుంపులుగా పోలింగ్ బూత్ లోకి వెళ్ళి రిగ్గింగ్ కూడ చేసారన్నారు. హైదరాబాద్ ఎంపీ బిజెపి అభ్యర్థి మాధవీలత గెలుస్తారు అని భయంతో ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఎంఐఎం గుండాలు ,ఇందుకు భాగంగా అరాఫత్ ,అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి ని కోరారు . ఫిర్యాదు చేసిన వారిలో జీత్ జైశ్వాల్ , , ఓం సింగ్ ,కాంచన జోషి , ప్రాచి జైన్, అనిల్ బజాజ్ పాల్గొన్నారు.



## త్వరలో కేబినెట్ విస్తరణ?

### బీసీ సామాజిక వర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్
### మంత్రి పదవికి సమర్థుడు వీర్లపల్లి శంకర్
### షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కు మంత్రి పదవి దక్కాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా కార్యకర్తలు అభిమానులు

షాద్ నగర్,మే17(ప్రభాత ఉదయం):అసెంబ్లీ సమావేశాల్లోపు మంత్రి వర్గ కేబినెట్ విస్తరించాలని సీఎం రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల సమాచారం మేరకు బీసీ,ముదిరాజ్,మైనారిటీ వర్గాలతో కలిపి నలుగురికి మంత్రులుగా అవకాశామివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్టు సమాచారం.ఆదిలాబాద్,నిజామాబాద్,రంగారెడ్డి జిల్లాల వారికి ప్రాధాన్యమిచ్చే అవకాశం ఉంది.అయితే షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బడుగు బలహీన వర్గాల నుండి తొలి సరిగా అసంబ్లీలో అడుగు పెట్టి ప్రజల కోసం అనునిత్యం సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్నారు.మంత్రి వర్గ విస్తరణలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ కు మంత్రివర్గంలో చోటు దక్కలని షాద్ నగర్ కు చెందిన పార్టీ సీనియర్లు కార్యకర్తలు,అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు నీటి సరఫరా ఉండదు

### డి ఈ రవి చంద్రారెడ్డి

జిల్లా ప్రతినిధి, మే17(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం రేవులపల్లిలోని నీటి శుద్ధి కర్మాగారాన్ని ఈనెల తేదీ 18 శనివారం శుభ్రపరుస్తున్నందున మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు , ప్రజలు అందుకు సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ డీఈఈ రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా ఆదివారం యధా విధంగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.



## జలసంరక్షణ అందరి బాధ్యత

### మంత్రి శ్రీధర్ బాబు

సిటీ బ్యూరో,మే17(ప్రభాత ఉదయం) జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు అన్నారు. జలసంరక్షణకు ప్రాధాన్యమిస్తూ నీటి వృథాను అరికట్టేలా నిర్మాణాలు ఉండాలన్నారు. హై దరాబాద్ లో జరుగుతున్న ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో లో ఈపీటీఆర్ఐతో కలిసి జలమండలి సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను వారు సందర్శించారు. ఇంకుడు గుంతల నిర్మాణం కోసం జలమండలి రూపొందించిన బ్రోచర్ ను వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ సంబరాల్లో బాల యువకులు

### లేమామిడి జూనియర్ క్రికెట్ లీగ్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం
### టోర్నీకి ఆర్థికంగా సహకరించిన గోగు వెంకట్ నారాయణ రెడ్డి
### గత మూడు రోజులుగా సాగుతున్న జూనియర్ క్రికెట్ సంబరాలు

కేశంపేట,మే17(ప్రభాత ఉదయం) కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణ రెడ్డి ఆద్వర్యంలో లేమామిడి జూనియర్ క్రికెట్ లీగ్ టోర్నీ ప్రారంభం అయింది.టోర్నీ లో పాల్గొనే క్రీడాకారులకు జెర్సీలను గోగు వెంకట్ నారాయణ రెడ్డి,గోగు శశి వర్ధన్ రెడ్డి ప్రదానం చేశారు.శుక్రవారం ఫైనల్ విజేతలకు బహుమతులు తన చేతుల మీదుగా జూనియర్ ఆటగాళ్లకు అందజేశారు.జూనియర్ క్రికెట్ ఆటగాళ్లు సంబరంతో మొదటి ప్రైజు రెండవ సైజు మూడవ సైజు అందుకున్నారు.గెలిచిన విజేతలను అభినందించిన గోగు వెంకట్ నారాయణరెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్,నాయకులు అమర్నాథ్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,ప్రమోద్,కర్ణకార్ రెడ్డి,బాలాజీ,హరి శంకర్,సీనియర్ ఆటగాళ్లు భాసిత్ శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# రోహిత్, నమన్‌ల పోరాటం వృథా

## లక్నో చేతిలో ముంబైకు తప్పని ఓటమి





ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ గా నిలిచిన ముంబై ఇండియన్స్ కు 2024 సీజన్ ఏ మాత్రం కలిసి రాలేదు. ఈ సీజన్ లో 14 మ్యాచ్ లను పూర్తి చేసుకున్న ముంబై కేవలం నాలుగింటిలో మాత్రమే గెలిచింది. తాజాగా శుక్రవారం (మే 17) లక్నోతో జరిగిన ఆఖరి మ్యాచ్ లోనూ ముంబై ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 6 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75), కేఎల్ రాహుల్ (55) అర్ధశతకాలతో రాణించారు. ముంబయి బౌలర్లలో తుషారా, చావ్లా తలో మూడు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సరికి 6 వికెట్లు కోల్పోయి 196 పరుగులు మాత్రమే చేసింది. దీంతో లక్నో 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ (68), నమన్ ధీర్ (62బి) చెలరేగి ఆడినా ఫలితం లేకపోయింది. లక్నో బౌలర్లలో రవిబిష్ణోయ్ 2, నవీనుల్ హక్ 2, కృనాల్ పాండ్య, మోసిన్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌తో ఇరుజట్లు తమ లీగ్ దశను ముగించాయి. ప్లే ఆఫ్ కుఅవకాశం లేకపోవడంతో ఇరు జట్లూ ఇంటి బాట పట్టాయి.



## టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా

# గౌతమ్ గంభీర్!

టీ20 ప్రపంచకప్ 2024తో రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగుస్తుంది. దీంతో కొత్త హెడ్ కోచ్ కోసం బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. ద్రవిడ్ కొనసాగే అవకాశం లేని నేపథ్యంలో ప్రధాన కోచ్ ఎవరవుతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు ప్రక్రియ మే 27న ముగుస్తుంది. ఈ క్రమంలో టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా ఉండాలని భారత మాజీ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ గౌతమ్ గంభీర్‌ను బీసీసీఐ కోరినట్లు తెలిసింది. ప్రస్తుతం ఐపీఎల్ 17వ సీజన్‌లో కేకేఆర్ జట్టుకు గంభీర్ మెంటార్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ ఐపీఎల్ సీజన్ తర్వాత గౌతమ్ గంభీర్‌తో తదుపరి చర్చలు జరుగుతాయని క్రీడా వర్గాలు అంటున్నాయి. టీ20 ప్రపంచకప్ తర్వాత ప్రధాన కోచ్ పదవిలో తన పదవీకాలాన్ని పొడిగించకూడదని ప్రస్తుత కోచ్ ద్రవిడ్ ఇప్పటికే బీసీసీఐకి తెలిపాడు. కెప్టెన్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్‌కు రెండు టైటిళ్లు అందించిన గంభీర్‌కు మంచి క్రికెటింగ్ బుర్ర ఉందని, వ్యూహ రచనలో దిట్ట అని పేరు. ప్రస్తుతం అతడు మెంటార్‌గా ఉన్న కోల్‌కతా అద్భుత ఆటతో ఐపీఎల్ 2024 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. దీంతో బీసీసీఐ గంభీర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు లక్నోను నడిపించిన అనుభవం ఉంది. అయితే బీసీసీఐ పెద్దలు అడగకున్నా సొంతంగా హెడ్ కోచ్ పదవి కోసం గౌతీ దరఖాస్తు చేసుకుంటాడా? లేదా? అన్నది ఆసక్తికరం. రోహిత్ శర్మతో అతడికి సత్సంబంధాలు ఉన్నా.. కింగ్ విరాట్ కోహ్లీతో విభేదాలు ప్రతిబంధకమే అని చెప్పాలి.

# బెంగళూరు గెలిచినా.. చెన్నైకే ‘ప్లే ఆఫ్స్’ ఛాన్స్

ప్లేఆఫ్స్ రేసులోని నాలుగు బెర్తుల్లో ఒక్కటి మాత్రమే ఇంకా ఫిల్ కాలేదు. దానికోసం చెన్నై - బెంగళూరు బరిలో నిలిచాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం వర్షం పడి మ్యాచ్ రద్దు అయితే చెన్నై నేరుగా నాకౌట్‌కు వెళ్లిపోతుంది.

### ఒకవేళ మ్యాచ్ జరిగితే పరిస్థితి ఎలా ఉంటుందో చూద్దాం.

చెన్నై ఏడు మ్యాచుల్లో గెలిచి 14 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. బెంగళూరు ఆరు విజయాలతో 12 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. వర్షం పడి మ్యాచ్ రద్దయితే.. చెన్నై ఖాతాలోకి 15 పాయింట్లు వస్తాయి. దాంతో ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్తుంది. అప్పుడు ఆర్సీబీ 13 పాయింట్లతో ఇంటిముఖం పడుతుంది. దాంతోపాటు ఇప్పటికే పెద్దగా ఆశలు లేని దిల్లీ, లఖ్‌నవూ కూడా టోర్నీ నుంచి నిష్క్రమించినట్లే. మ్యాచ్ జరిగి చెన్నై విజయం సాధిస్తే.. మరే ఇతర గణాంకాలతో సంబంధం లేకుండా నాకౌట్‌కు చేరుతుంది. ఒకవేళ ఓడినా సీఎస్కేకు అవకాశం ఉంది. అయితే... ఆ ఓటమి 18 పరుగుల లోపే ఉండాలి. ఒకవేళ బెంగళూరు గెలిచి ఇరుజట్ల పాయింట్లు సమమైతే.. మెరుగైన నెట్ రన్‌రేట్ కారణంగా చెన్నైకే అవకాశం దక్కుతుంది.

### బెంగళూరు తొలుత బ్యాటింగ్ చేస్తే..

మ్యాచ్ 20 ఓవర్లు, 19 ఓవర్లు జరిగితే చెన్నై ముందు 200 పరుగుల లక్ష్యం పెట్టాలి. ఆ జట్టును 182కే కట్టడి చేయాలి.

మ్యాచ్ 18 ఓవర్లు జరిగితే 190 పరుగులు చేయాలి.. సీఎస్కేను 172కే పరిమితం చేయాలి.

17 ఓవర్లలో 180 రన్స్ చేస్తే.. సీఎస్కేను 162 రన్స్‌కే నియంత్రించాలి.

16 లేదా 15 ఓవర్లు జరిగితే ఆర్సీబీ 170 పరుగులు చేయాలి. చెన్నైను 152కే కట్టడి చేయాలి.

కనీసం 5 ఓవర్ల గేమ్ జరిగినప్పుడు బెంగళూరు 80 పరుగులు చేస్తే.. చెన్నైను 62కే పరిమితం చేయాలి.

### ఆర్సీబీ సెకండ్ బ్యాటింగ్ అయితే..

20 ఓవర్ల గేమ్ జరిగి ఆర్సీబీ తొలుత బౌలింగ్ చేస్తే సమీకరణాలు ఇలా ఉన్నాయి.

చెన్నై నిర్దేశించే 201 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలోనే పూర్తి చేయాలి.

19 ఓవర్ల మ్యాచ్ అయితే 17.1 ఓవర్లలోనే 201 రన్స్‌ను ఛేదించాలి.

ఒకవేళ మ్యాచ్ 18 ఓవర్లు.. 191 పరుగుల లక్ష్యమైతే.. ఆర్సీబీ 16.1 ఓవర్లలోనే పూర్తి చేయాలి.

మ్యాచ్ 17 ఓవర్లు అయితే.. 181 రన్స్ టార్గెట్‌ను 15.1 ఓవర్లలోనే ఛేదించాలి.

మ్యాచ్ 16 లేదా 15 ఓవర్లు జరిగి.. లక్ష్యం 171 పరుగులైతే.. ఆర్సీబీ 11 బంతులు మిగిలిఉండగానే విజయం సాధించాలి.

వర్షం కారణంగా మ్యాచ్ కనీసం 5 ఓవర్లకు కుదిస్తే.. అప్పుడు 81 పరుగుల టార్గెట్ ఎదురైతే 3.1 ఓవర్లలోనే ఛేదించాలి.



# ప్రభాస్ పోస్ట్‌పై అభిమానుల తర్జనభర్జలు

## ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్ల ఆసక్తి




టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ’డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకీ ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి’ అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న ’కల్కి’ సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం. తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. ఆయన ఈ సినిమాలో భాగమైనట్లు వెల్లడించినప్పుడు కూడా ఆనందంతో పోస్ట్ పెట్టారు.. ‘నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా‘ అని అన్నారు. ఇప్పుడు కూడా ఆయన కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించు కుంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లరే ’కల్కి 2898 ఏడీ. ఇందులో కమల్‌హాసన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్‌కు జోడీగా దీపిక పదుకొణె నటిస్తుండగా పశుపతి, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## గేమ్ ఛేంజర్ తరవాతే

# బుచ్చిబాబుతో సినిమా

గ్లోబల్‌స్టార్ రాంచరణ్ హీరోగా, అగ్ర దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ’గేమ్ ఛేంజర్’ షూటింగ్ మొదలై చాలా కాలం అయినా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. ఇటీవల తాజా షెడ్యూల్ మొదలు పెట్టారు. అక్టోబర్‌లో విడుదల చేయాలన్న తాపత్రయంతో శరవేగంగా చిత్రీకరణ చేస్తున్నారు. ఈ చిత్రం తర్వాత రామ్‌చరణ్ ’ఉప్పెన’ ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ’ఆర్సీ 16’ వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం చేయబోతున్నారు. ఇటీవల గ్రాండ్‌గా ఈ చిత్రం పూజా రెగ్యులర్ షూటింగ్ ఇంకా మొదలు కాలేదు. దర్శకుడు బుచ్చిబాబు అయితే షూటింగ్ ఎప్పుడు మొదలుపెడదామా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే ’గేమ్ చేంజర్’ షూటింగ్ పూర్తి కాకుండా రాంచరణ్ ఈ సినిమా షూటింగ్ పాల్గొనకూడదని ఫిక్స్ అయ్యారట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ’ఆర్సీ 16’ షూటింగ్‌ను జూనలో ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్ ఎంపికయ్యారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. గేమ్ ఛేంజర్ చిత్రాన్ని అక్టోబర్ 10 న విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం.

# కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తారల తళుక్కులు

## క్యాట్ వాక్‌తో ఆకట్టుకున్న ఐశ్వర్య..ఊర్వశి రౌతాల

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. కేన్స్ ఫిలం ఫిస్టివల్‌లో మన తారలు తళుక్కుమన్నారు. ఇద్దరు తారలు తమ అందాల ఆరబోతతో ఆకట్టుకున్నారు. ఇందులో మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తళుక్కుమన్నది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆ బ్యూటీ క్యాట్‌వాక్ చేసింది. మెగాలోపోలిస్ ఫిల్మ్ కోసం ఆమె రెడ్‌కార్పెట్‌పై జిగేల్మన్నది. ఫాల్గుణి అండ్ షేన్ పీకాక్ డిజైనర్లు రూపొందించిన బ్లాక్ గౌన్‌లో ఐశ్వర్య దర్శనమిచ్చింది. గత రెండు దశాబ్దాల నుంచి కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య.. ఫిల్మ్ లవర్స్‌ను థ్రిల్ చేస్తూనే ఉన్నది. త్రీడీ మెటాలిక్ ఎలిమెంట్స్ ఉన్న మోనోక్రోమ్ గౌన్‌లో ఐశ్వర్య కనిపించారు. అయితే ఐశ్వర్య కుడి చేతికి ఇటీవల గాయమైంది. అయితే ఏ కారణం చేత ఆమెకు గాయమైందో తెలియదు. కానీ చేతి కట్టుతోనే ఆమె క్యాట్‌వాక్‌లో పాల్గొన్నది. ఐశ్వర్య కూతురు ఆరాధ్య కూడా ఫిల్మ్ ఫెస్టివల్‌లో కనిపించింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, అదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమిచ్చారు. 77వ కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య క్యాట్‌వాక్‌లో పాల్గొనడం ఇది 21వసారి. ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై క్యాట్ వాక్‌తో ఆకట్టుకోగా.. తాజాగా మరో నటి ఊర్వశి రౌతేలా సైతం సందడి చేసింది. కస్టమ్ మేడ్ గౌనులో హొయలు పోతూ అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఐశ్వర్య తన కూతురు ఆరాధ్యతో కలిసి పాల్గొనింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, అదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమివ్వనున్నారు.

# ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్ మూవీ

## చిత్రానికి డ్రాగన్ పేరు పెట్టినట్లు వైరల్



ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను అధికారికంగా ప్రకటించి చాలా నెలలు అవుతోంది. అప్పటి నుంచి దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ మూవీ టీమ్‌ను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ’ఎన్టీఆర్31’వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి ’డ్రాగన్’ పేరు ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పేరుతో కొన్ని పోస్టర్లు ఎక్స్‌లో దర్శనమిస్తున్నాయి. అక్టోబర్‌లో ఈ భారీ బ్జడెట్ మూవీ పట్టాలెక్కనున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని కూడా రెండు భాగాలుగా తెరకెక్కించాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ప్రస్తుతం అటు ప్రశాంత్ నీల్ , ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రశాంత్ నీల్ ’సలార్2’ పనుల్లో మునిగిపోయారు. ఎన్టీఆర్ ’దేవర’ షూటింగ్‌లో ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా ఇది. సముద్ర తీర ప్రాంతం నేపథ్యంలో రెండు భాగాలుగా రూపొందుతోంది. ఈ మూవీతోనే బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ (ఏజీనితలతి ఐజూనీనీస) టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడు. తొలి భాగం అక్టోబరు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు ’వార్2’లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఈసినిమాతో ఆయన బాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.